**C**

**CCE PF**
**CCE PR**
**NSR & NSPR**


**ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003**

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESHWARAM, BANGALORE – 560 003**


**ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಮಾರ್ಚ್ / ಏಪ್ರಿಲ್, 2022**

**S.S.L.C. EXAMINATION, MARCH / APRIL, 2022**

# ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ದಿನಾಂಕ : 28. 03. 2022 ] **ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

Date : 28. 03. 2022 ] **CODE No. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. & ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)**

**(Private Fresh & Private Repeater / NSR & NSPR)**

**[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125**

**[ Max. Marks : 125**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| I. | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 10 × 1 = 10 |
| 1. | పూరాణేతిహాసాలు — ఇది ఈ సంధియగును | |
| | (ఏ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి | |
| | (సి) వృద్ధి సంధి (డి) యణాదేశ సంధి | |
| | *జవాబు :* (బి) గుణ సంధి | |
| 2. | చదువు సంధ్యలు — ఇది ఈ సమాసమగును | |
| | (ఏ) ద్విగు సమాసం (బి) తత్పురుష సమాసం | |
| | (సి) ద్వంద్వ సమాసం (డి) కర్మధారయ సమాసం | |
| | *జవాబు* (సి) ద్వంద్వ సమాసం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 3. | కమల — ఇది ఈ గణమగును<br>(ఏ) స గణం (బి) ర గణం<br>(సి) త గణం (డి) న గణం<br>*జవాబు :* (డి) న గణం | |
| 4. | పులి, సింహం, నక్క, చిలుక — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి<br>(ఏ) పులి (బి) సింహం<br>(సి) నక్క (డి) చిలుక<br>*జవాబు :* (డి) చిలుక | |
| 5. | వలనన్, కంటెన్, పట్టి — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు<br>(ఏ) చతుర్థీ (బి) పంచమీ<br>(సి) షష్ఠీ (డి) సప్తమీ<br>*జవాబు* (బి) పంచమీ | |
| 6. | వినుత మంచి పుస్తకం చదివెను — ఇందలి నామవాచక పదం<br>(ఏ) వినుత (బి) మంచి<br>(సి) పుస్తకం (డి) చదివెను<br>*జవాబు* (ఏ) వినుత | |
| 7. | జాబు, జవాబు — వీటికి నానార్థముల నిచ్చు పదం<br>(ఏ) తూర్పు (బి) పడమ<br>(సి) దక్షిణం (డి) ఉత్తరం<br>*జవాబు :* (డి) ఉత్తరం | |
| 8. | మహాభారతంలోని భాగాలను ఇలా అంటారు<br>(ఏ) స్కంధాలు (బి) కాండలు<br>(సి) పర్వాలు (డి) సర్గలు<br>*జవాబు :* (సి) పర్వాలు | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | లేఖకు ప్రాణం<br>(ఎ) తేది (బి) సంబోధన<br>(సి) ముగింపు (డి) విలాసం<br>*జవాబు :* (డి) విలాసం | |
| 10. | నృపాలుడు — దీనికి పర్యాయ పదాలు<br>(ఎ) చంద్రుడు, రాజు (బి) ప్రభువు, చంద్రుడు<br>(సి) నృపతి, చంద్రుడు (డి) రాజు, నరపతి<br>*జవాబు :* (డి) రాజు, నరపతి | |
| II. | కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 5 × 1 = 5 |
| 11. | ఐ, ఔ లు : వృద్ధులు :: ఆ, ఈ, ఏ లు : ........................ .<br>*జవాబు :* త్రికములు | |
| 12. | ధర్మం × అధర్మం :: వివేకం × ........................ .<br>*జవాబు :* అవివేకం | |
| 13. | వృద్ధి : వడ్డి :: దీపం : ........................ .<br>*జవాబు :* దివ్వె | |
| 14. | తపనుడు = సూర్యుడు :: ధేనువు = ........................ .<br>*జవాబు :* ఆవు | |
| 15. | వన్నె : వన్నియ :: మకరందం : ........................ .<br>*జవాబు :* మరందం | |
| III. | ఒక వాక్యములో జవాబులు రాయండి : | 8 × 1 = 8 |
| 16. | దూడపాలు త్రాగే దాకా ఆవు ఎలా ఉంది ?<br>*జవాబు :*<br>దూడపాలు త్రాగే దాకా ఆవు రాతి గోవులా నిలబడి ఉంది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 17. | పాండవులున్న వనం పేరేమిటి ? | |
| | ***జవాబు :*** | |
| | పాండవులున్న వనం పేరు ద్వైత వనం. | |
| 18. | పల్లెటూరి ప్రజలు దేనిమీద ఆధారపడియున్నారు ? | |
| | ***జవాబు :*** | |
| | పల్లెటూరి ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడియున్నారు. | |
| 19. | సంస్కృతంలో సామెతను ఏమంటారు ? | |
| | ***జవాబు :*** | |
| | సంస్కృతంలో సామెతను 'సూక్తి' లేదా 'సుభాషితం' అని అంటారు. | |
| 20. | తండ్రి మాట కోసం అడవికి వెళ్ళింది ఎవరు ? | |
| | ***జవాబు :*** | |
| | తండ్రి మాట కోసం అడవికి వెళ్ళింది రాముడు. | |
| 21. | దుర్యోధనునకు ఎవరిపై ఈర్ష్య ఉండేది ? | |
| | ***జవాబు :*** | |
| | దుర్యోధనునకు భీమునిపై ఈర్ష్య ఉండేది. | |
| 22. | తిమ్మన ఏ రంగంలో నిపుణుడు ? | |
| | ***జవాబు :*** | |
| | తిమ్మన చదరంగంలో నిపుణుడు. | |
| 23. | కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్థి దేనికి లభించింది ? | |
| | ***జవాబు :*** | |
| | కంబారగారికి సమగ్ర రచనలకు జ్ఞానపీఠ ప్రశస్థి లభించింది. | |
| IV. | ***మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :*** | 15 × 2 = 30 |
| 24. | రైతులో త్రిమూర్తుల రూపం ఎలా దాగివుంది ? | |
| | ***జవాబు :*** | |
| | ఎద్దులు తోలెడి వేళ రైతు ఈశ్వర స్వరూపుడు. విత్తనాలు చల్లునపుడు బ్రహ్మ. పంట కుప్పలు వేయు వేళ మహా విష్ణువు అయిన రైతు ఒక్కడే ఆ త్రిమూర్తుల రూపాలను పొందాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 25. | సద్గుణాఢ్యుని స్వభావం ఎలాంటిది ?<br>*జవాబు :*<br>మంచి గంధపు చెక్క తాను అరిగిపోతూ కూడా తనలోని సువాసనలచే జనులకు వేడుక కలిగించేటట్లుగా, సుగుణవంతుడు తాను కష్టాలలో ఉండి కూడా పరులకు కీడు తలపక మేలు చేస్తుంటాడు. | |
| 26. | వజ్రనాభుడు ఎవరిపై దండెత్తాడు ? ఈయన సేనలు ఎక్కడ విడిది చేశాయి ?<br>*జవాబు :*<br>వజ్రనాభుడు ఇంద్రునిపై దండెత్తాడు. ఈయన సేనలు నందనోద్యాన వనంలో విడిది చేశాయి. | |
| 27. | ధన దాన్య పుత్ర బాంధవ జన లాభంబులు దేనితో సరికావు ?<br>*జవాబు :*<br>తాను సుఖంగా ఉంటూ, తన శత్రువులు చాలా కష్టాలు పడుతుండటం చూచి సంతోషించడం కంటె ధన దాన్యాదులు, పుత్రులు, బంధువులు ఎక్కువ కాదు. | |
| 28. | కల్పన జన్మస్థలమేది ? వారి తల్లిదండ్రులెవరు ?<br>*జవాబు :*<br>కల్పన జన్మస్థలం హర్యానాలోని ముల్తాన్ జిల్లాలోని కర్నాల్. వీరి తల్లిదండ్రులు సంయోగిత, బనారసీలాల్‌లు. | |
| 29. | రైతుకు ఇష్టమైన ఆటలు ఏవి ?<br>*జవాబు :*<br>రైతుకు ఇష్టమైన ఆటలు పులి జూదము, పాచిక లాట, చదరంగం, పచ్చీసు మొదలైనవి. | |
| 30. | సామెతలు ఎన్నిరకాలు ? అవి ఏవి ?<br>*జవాబు :*<br>సామెతలు రెండు రకాలు. అవి (1) జనప్రియ సామెతలు, (2) గ్రంథస్థ సామెతలు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 31. | కంబార ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?<br>*జవాబు :*<br>చంద్రశేఖర కంబారగారు 1937 వ సంవత్సరం జనవరి 2 న జన్మించారు. వీరు బెళగావిలోని హుక్కేరి తాలూకాలోని ఘోడగేరిలో జన్మించారు. | |
| 32. | వృద్ధ మాతాపితలున్న యిల్లు ఎలా వర్ధిల్లుతుంది ?<br>*జవాబు :*<br>వృద్ధ మాతాపితలున్న యిల్లు నిండు కుండలా, పాలవెల్లిలా వారి బోసినవ్వుల ఆశీస్సులతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తుందనడంలో సందేహం లేదు. | |
| 33. | కత్తిని వీరమ నాయునికి ఇస్తూ రాయలు ఏమన్నాడు ?<br>*జవాబు :*<br>కత్తిని వీరమ నాయునికి రాయలు ఇస్తూ ఇదే కరవాలము. మదాంధుడగు ఆ రాజద్రోహిని సజీవముగా గాని. అతని శిరమును గాని తెమ్ము. ఇదేమా ఆశీస్సులు అన్నారు. | |
| 34. | పెద్దల మాట చద్ది మూట అని ఎందుకుంటారు ?<br>*జవాబు :*<br>వృద్ధులైన తల్లిదండ్రులకు ఎంతో జీవితానుభవం ఉంటుంది. ఏ కష్టానికి ఎలా స్పందించాలి ? ఏ సమస్యలకు ఎలా స్పందించాలి ? ఏపాటకు ఏ తాళం వేయాలి ? అనే సమస్త విషయాలు వారికి అనుభవైక వేద్యాలు. వారి సలహాలు, ఆదేశాలు ఎంతో విలువైనవి. అందుకే పెద్దల మాట చద్దిమూట అనే సామెత ప్రచురమైంది. | |
| 35. | పాండవులలో భీముడెలాంటివాడు ?<br>*జవాబు :*<br>పాండు కుమారులలో భీముడు కొంటె పిల్లవాడు. బలిష్టుడు, మోటుగాడు. | |
| 36. | ఫల్గుణుడు ఎలాంటి బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు ?<br>*జవాబు :*<br>నార చీరలు ధరించి, ఆకులు ఆలములు తింటూ, ఘోరారణ్యంలో ఆపదల-మధ్యలో అర్జునుడు బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 37. | ఏమి సిద్ధమని త్రిజట భావించింది ?<br>*జవాబు :*<br>రావణుని మరణం, రఘురాముని విజయం ఏవిధంగా చూసినా తథ్యం అని త్రిజట భావించింది. | |
| 38. | కణ్వుడు ఎలాంటి తపస్వి ? ఆయన ఏపాశాన్ని తెంచుకోలేక పోయాడు ?<br>*జవాబు :*<br>కణ్వుడు ఇంద్రియాలను జయించిన తపస్వి. ఆయన ప్రేమ పాశాన్ని తెంచుకోలేక పోయాడు. | |
| V. | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | 4 × 3 = 12 |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 39. | గోన బుద్ధారెడ్డి<br>*జవాబు :*<br>*కాలము :* 13 వ శతాబ్దం<br>*రచనలు :* రంగనాథ రామాయణం<br>*విశేషాలు :* మృదుమధురమైన శైలిలో సామాన్యులకు కూడా అర్థమయ్యేలా ద్విపదలో రామాయణాన్ని రచించాడు. | |
| 40. | దేవులపల్లి రామానుజరావు<br>*జవాబు :*<br>*కాలము :* 26. 08, 1917 లో వరంగల్లులో జన్మించారు.<br>*రచనలు :* పచ్చతోరణం, నవ్య కవితా నీరాజనం, వ్యాస మంజూష మొదలగు రచనలు.<br>*విశేషాలు :* ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా, గోల్కొండ పత్రికా సంపాదకులుగా పని చేశారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 41. | పింగళి సూరన<br>*జవాబు :*<br>*కాలము :* 16, 17 శతాబ్దాల మధ్యకాలంవాడు<br>*రచనలు :* కళా పూర్ణోదయం, రాఘవ పాండవీయం, ప్రభావతీ ప్రద్యుమ్నం మొదలగునవి.<br>*విశేషాలు :* ఇతనిశైలి భావ గాంభీర్యంతో రమణీయంగా ఉంటుంది. | |
| 42. | అంతటి నరసింహం<br>*జవాబు :*<br>*జన్మస్థలం :* కడప మండలంలోని వెంకటరాజు పల్లి గ్రామం<br>*కాలము :* ఆధునిక కాలమువాడు<br>*రచనలు :* ఆదర్శభావం, స్వగతం, రామరాయలు, పరిష్కారం మొదలైనవి.<br>*విశేషాలు :* కడప ప్రభుత్వ కళాశాలలో ప్రధానాంధ్రోపన్యాస కులుగా పనిచేశారు. | |
| VI. | పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము : | 1 × 3 = 3 |
| 43. | ఎంచమునీంద్రులందు విజితేంద్రియుడైన తపస్వికూర్మిగా<br>*జవాబు :* | |

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| ఎంచము | నీంద్రులం | దు విజి | తేంద్రియు | డైన త | పస్వికూ | ర్మిగా |

*లక్షణములు :*

1) పై పాదమునందు వరుసగా భ, ర, న, భ, భ, ర, వ అను గణములున్నవి.

2) ప్రతి పాదమునందు 20 అక్షరములు గలవు.

3) 1-10 వ అక్షరములకు యతి మైత్రి కలదు.

4) ప్రాస నియమము కలదు.

5) ఇది వృత్త పద్యము.

6) పై పాదము ఉత్పలమాలకు చెందినది.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| VII. | **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** | 1 × 3 = 3 |
| 44. | కృష్ణుని కీర్తి హంస వలె ఆకాశగంగయందు విహరించుచున్నది. | |
| | ***జవాబు :*** | |
| | 1) ఉపమేయం : కృష్ణుని కీర్తి | |
| | 2) ఉపమానం : హంస | |
| | 3) ఉపమావాచకం : వలె | |
| | 4) సమాన ధర్మం : ఆకాశగంగయందు విహరించుచున్నది | |
| | ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పుటవలన ఉపమాలంకారమగును. | |
| VIII. | **ఏవేని రెండు సామెతలను వివరించడం :** | 2 × 3 = 6 |
| 45. | అనువుగాని చోట అధికులమనరాదు. | |
| | *లేదా* | |
| | పేదవాని కోపం పెదవికి చేటు. | |
| | ***జవాబు :*** | |
| 46. | సాధనమున పనులు సమకూరు ధరలోన. | |
| | *లేదా* | |
| | చిత్త శుద్ధి లేని శివ పూజలేలరా! | |
| | ***జవాబు :*** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| IX. | **సందర్భములను వివరించండి :** | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 47. | గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.<br>*జవాబు :*<br>కవి పరిచయం : పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రచించిన త్రిజటా స్వప్నం పాఠంలోనిది.<br>సందర్భం : త్రిజట రాక్షస స్త్రీలతో పలుకుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : త్రిజట సీతాదేవి దుఃఖాన్ని చూడలేక ప్రక్కకు తొలగి ఒక చోట నిద్రించి కలగని లేచి రాక్షస స్త్రీలను చూచి నేనొక కలగన్నాను. మీకు చెబుతాను వినండని రాముడు ఏనుగు మీద రావడం చూచానని తెలుపుటయే దీని భావం. | |
| 48. | మాటలాడ పనికలిగి వచ్చితిని.<br>*జవాబు :*<br>కవి పరిచయం : పై వాక్యమును పింగళి సూరన రచించిన విన్నపం పాఠంలోనిది.<br>సందర్భం : వజ్రనాభుని దౌష్ట్యాలను ఇంద్రుడు కృష్ణునికి విన్నవించుచున్న సందర్భంలోనిది.<br>వివరణ : వజ్రనాభుడు ఒక నాడు తన సైన్యంతో పాటు ఇంద్రుని మందిర ద్వారం దగ్గరకు వచ్చాడు. నీతో పని ఉంది మాట్లాడాలి అని లోనికి చెప్పి పంపించెనని దీని భావం | |
| 49. | ఎటుల వన్నియదెచ్చెదో నాకు పుత్రికా!<br>*జవాబు :*<br>కవి పరిచయం : పై వాక్యాన్ని పిల్లల మర్రి పినవీరభద్రుడు రచించిన మమకారం పాఠంలోనిది.<br>సందర్భం : కణ్వుడు శకుంతలతో పలికిన సందర్భంలోనిది.<br>వివరణ : ఇక నుంచి నామీద నీ కున్న ప్రేమను అత్తవారింటిలోని పెద్దల వైపు చూపుము. ఇక్కడి ముని కన్యలపై నిలిపిన ప్రేమను అక్కడి బంధువుల స్త్రీల పైనను చూపుము. ఇష్టా గోష్టి సందర్భాలలో ఇక్కడి విషయాల ప్రస్తావన చేయక, నిత్యం నీ భర్త సేవలో మునిగి పోయి నాకు ఎలా కీర్తిని తెస్తావో అని శకుంతలతో కణ్వుడు పలుకుటయే దాని భావము. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

50. పుట్టి బుద్ధెరిగిన నాటినుండి కలలు కనింది.

*జవాబు :*

*పరిచయం :* పై వాక్యము కల్పనా చావ్లా పాఠంలోనిది.

*సందర్భం :* కల్పనా చావ్లా గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.

*వివరణ :* కల్పనా చావ్లా ఆకాశపు రహస్యాలను అవగతం చేసుకోవాలని, గగనగామియై గ్రహాంతర యానం చేసి గ్రహాల గుట్టు మట్టు రట్టు చేయాలని, ఆకాశపుటంచులు తాకాలని పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి కలలు కనిందని తెలుపుటయే దీని భావం.

51. కంబారగారి సాహితీ ప్రతిభను రూపొందించింది.

*జవాబు :*

*పరిచయం :* పై వాక్యం డా. చంద్రశేఖర కంబార పాఠంలోనిది.

*సందర్భం :* కంబారగారి సాహిత్య సేవను గూర్చి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.

*వివరణ :* చిన్నతనంలో తల్లినోట విన్న జానపద గీతాలు, ఊళ్ళో ప్రదర్శించే బయలాటలు, సంగ్యాబాళ్యడప్పులాట. లావణిగీతాల ఆలాపన కంబార మనస్సులో చెరగని ముద్రవేశాయి. ఇలాంటి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించుటయే దీని భావం.

52. దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడి ఎరుగరా!

*జవాబు :*

రచయిత *పరిచయం :* పై వాక్యమును అంతటి నరసింహం రచించిన భవనవిజయం పాఠంలోనిది.

*సందర్భం :* రాయలు అయ్యల రాజు రామభద్రునితో పలికిన సందర్భంలోనిది.

*వివరణ :* అయ్యల రాజు రామ భద్రునితో నాది తెలుగు దేశము. నేను తెలుగు వల్లభుడను. దేశభాషలందు తెలుగే లెస్సయను నానుడి ఎరుగరా అని రాయులు తెలుపుటయే దీని భావము.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| X. | పద్య సారాంశమును రాయడం : | 1 × 4 = 4 |
| 53. | ఓహో, కృషీవల! ఓ కష్టజీవి<br>జీవాలు సంసృష్టిజెందు నీకృషిని,<br>లోకాలు జీవించు నీ కష్టమందు<br>అన్నదాతవు నీవు అన్నమే నీవు<br>*జవాబు :*<br>ఓ కర్షకా! నీ కృషితో ప్రాణులు జీవం పోసుకుంటాయి. లోకాలు జీవించడానికి నీ కష్టమే కారణం. నీవు కేవలం అన్నదాతవే కాదు. సాక్షాత్తు అన్నమే నీవు. | |
| XI. | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 54. | చదువదియెంత గల్గిన ........................................<br>...................................................................<br>...................................................................<br>................................... నేర్చునటయ్య భాస్కరా!<br>*లేదా*<br>భూషలుగావు ....................................................<br>...................................................................<br>...................................................................<br>....................................... నశియించునన్నియున్.<br>*జవాబు :*<br>చదువదియెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా<br>చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం<br>బదునుగ మంచికూర నలపాకము చేసిననైననందు నిం<br>పొదవెడునుప్పు లేక రుచి పుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా!<br>లేదా<br>భూషలుగావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్<br>భూషితకేశపాశమృదు పుష్ప సుగంధ జలాభిషేకముల్<br>భూషలుగావు పూరుషుని భూషితు జేయుఁబవిత్రవాణి, వా<br>గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించునన్నియున్. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| XII. | **ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :** | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |
| 55. | 'అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా' - దీనిని వివరించండి.<br>*లేదా*<br>కౌరవ పాండవుల మధ్య కలహానికి దారితీసిన పరిస్థితులను వివరించండి.<br>***జవాబు :***<br>గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగులు భీముని కాటువేసినవి. ఆ కాటు వలన నతని యుదరగోళములోని విషము విఱిగి పోయినది. భీముడు బంధములు ద్రెంపుకొన్నాడు. ఇంతలో ఆర్యకుడును నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతీ తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీమునెక్కువగానాదరించి సర్వవిషహరమును, బలకరమునునైన రసమొకటి యిచ్చి, త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు.<br>భీముడు సుఖముగా నిల్లు చేరుకొని జరిగిన కథయంతము అన్నకు చెప్పినాడు. యుధిష్ఠిరుడీ సంగతి యెవరికిని తెలుప వలదన్నాడు. భీముడార్యక దత్త రస మహిమ చేత నాగాయుత బలుడైనాడు.<br>దుర్యోధనుడు చేసిన మహాపకారము మరుత్సుతునకీ విధముగా మహోపకారమైనది. అదృష్టవంతులకాపదలును సంపదలుగానే పరిణమించును గదా!<br>*లేదా*<br>పాండు కుమారులు మంచి తెలివి తేటలు గలవారు. సహజముగనే వినీతులు. పైగా తండ్రియండ తప్పిన వారగుటచేతను, ఉన్నది పరగృహము గావునను అణగి మణగి మెలగుచు తాతగారికిని, పెద తండ్రిగారికిని, దక్కిన పెద్దలకు విధేయులై, చుట్టాలకు తలలో నాల్కలై అందరి మన్ననలకును భాజనములైనారు.<br>దుర్యోధనాదులకదియొప్ప లేదు. వారు 'మహారాజు బిడ్డల'మన్న దిమాకు | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | గలవారు. అందువలన పెద్ద–పిన్నయంతరవులను అంతగా పాటించువారుగారు. వారికి పాండవులు జ్ఞాతులు కదా! జ్ఞాతిత్వమే విరోధి హేతువు అయి యుండగా పైపెచ్చువారు తమయింట తమకంటె మిన్నగా మన్ననలందుచున్నారు. అదియెట్లు సహ్యమగును ? గతి మాలి మాపంచనబడియున్న యీ నిర్భాగ్యులకింత మన్ననయా ? అన్న భావము కౌరవులకేర్పడినది. దానికి తోడు చదువు సంధ్యలయందును. సాము గరిడీల యందును తమకంటె వారు మేలు చేయిగా మెట్టుకు మెట్టు ఎక్కిపోవుచుండుట మరింత కలహమునకు కారణములయ్యాయి. | |
| 56. | ఆవు దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?<br>*లేదా*<br>వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.<br>***జవాబు :***<br>ఆవు మేతకోసం అడవికి వెళ్ళింది అక్కడ పెద్ద పులికి దొరికి పోయింది. ఆ పులితో ఆవు నాకొక చిన్న దూడ ఉన్నది. దానికి పాలిచ్చి వెంటనే వస్తానని వేడుకొనగా, పులి ఆవుకు అనుమతి ఇచ్చి పంపింది. ఆ ఆవు వేగంగా పరుగెత్తు కొచ్చి తన దూడకు పాలు ఇస్తూ ఈ విధంగా కొన్ని హితవచనాలు పలికింది.<br>ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు నాకు ఋణం తీరిపోయింది ఇకపై నన్నెప్పుడూ గుర్తుకు తెచ్చుకోవద్దనీ, నాపై ఆశలు వదులు కొమ్మన్నది.<br>పొలంలో ఒంటరిగా తిరగాడ వద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి పోవద్దు. గుంపులో దూరి కలబడవద్దు. నూతుల దరులలోను, లోతైన చోట్ల, ఎంత లేతగడ్డి ఉన్నా, ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళవద్దు. తామర తూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలిక. అలాగే తల్లిలేని బిడ్డడన్నను చాలా తేలిక.<br>*లేదా*<br>ఆవు మేత కోసం అడవికి వెళ్ళి పులి కంట పడింది. పులి అనుమతిలో ఆవు దూడకు పాలిచ్చుటకు వేగంగా పరిగెత్తుకుంటూ అరుస్తూ వెళ్ళింది. తన దూడ పాలు తాగుతున్నంత సేపూ కదలకుండా రాతి గోవులా నిలబడింది. తాను పులికి ఆహారమైతే తల్లిలేని బిడ్డగా ఎన్నికష్టాల పాలవుతాడోనని ఆలోచించింది. ఆవు తన దూడకు కొన్ని హితవచనాలు పల్కింది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | తనకు మంచి మాటలు చెప్పే తన తల్లిని చూచి ఆదూడ ఇలా అడిగింది. అమ్మా ఎందుకు ఇలా మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఆవు ఇలా సమాధానమిచ్చింది. తనను తన యజమాని ఎవరికి అమ్మలేదు. నేనే వెళుతున్నానని వివరంగా చెప్పడంతో దూడ భయపడింది. అంబా! అని అరిచింది. అమ్మా నీ వెక్కడికి పోతావు ? నన్ను వదలి పులినోటబడటానికి వెళ్తున్నావా ? సరే ఇంక ఈ బ్రతుకెందుకని వాపోయింది. పుట్టాక చావు తప్పదు వ్యర్థంగా ప్రాణం విడవడం కంటే సజ్జనులకు కీర్తిని తెచ్చే ఉపయోగం కలిగించే చావు మంచిది కదా! అని ఆవు చెబుతుంది. శోకమనే అగ్నిని తన చల్లని మాటలు అనే వర్షంతో ఆర్పివేసి, దానిని అక్కడేనే ఉండేలా చేసి, వెంటనే పులి దగ్గరకు వెళ్ళింది. | |
| XIII. | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం :** (ప్రతి జవాబుకు 2 మార్కులు) | 1 × 4 = 4 ( 2 × 2 = 4 ) |
| 57. | భారవి భట్టు యొక్క తండ్రి భవాని భట్టు. ఇతడు గొప్ప పండితుడు. అట్లగుటచే తన కుమారుని విద్యా ప్రతిష్టుని చేసి ఇరువది సంవత్సరములు దాటక ముందే గొప్ప పండితున్ని చేసెను. బాల్య వయస్సునకు మించిన పాండిత్యము, తగిన కవిత్వం దానికి తగిన వినయ సంపత్తి భారవికి పెట్టని అలంకారములై విశేషకీర్తిని చేకూర్చెను. 'పుత్రాధిచ్ఛేత్ పరాజయం' అను ఆర్యోక్తి భవాని భట్టు నందు సార్థకమయ్యెను. భారవి సకల శాస్త్రములందు తండ్రిని మించిన తనయుడయ్యెను. అందుచే భవాని భట్టు సర్వవిధముల తన్ను ధన్యునిగా భావించెను. విద్వాంసులెవరైనా భవానీ భట్టునొద్ద కుమారుని గూర్చి స్తోత్రము చేసినపుడు భవానీ భట్టు మాత్రము కుర్రవాడు వానికేమి తెలియును. వానికేమియును రాదు. మీకు వాని యందుగల అభిమానము చేత అట్లనుచున్నారు.<br>*ప్రశ్నలు :*<br>అ) భవాని భట్టునందు సార్థకమయ్యే ఆర్యోక్తిని తెలపండి.<br>ఆ) భారవికి పెట్టని అలంకారములను తెల్పండి.<br>***జవాబు :***<br>అ) 'పుత్రాధిచ్ఛేత్ పరాజయం' అను ఆర్యోక్తి భవాని భట్టు నందు సార్థకమయ్యెను.<br>ఆ) బాల్య వయస్సునకు మించిన పాండిత్యము, తగిన కవిత్వం దానికి తగిన వినయ సంపత్తి భారవికి పెట్టని అలంకారములు | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| XIV. | ***ఒకదానికి లేఖ రాయడం :*** | 1 × 5 = 5 |
| 58. | మీరు చూచిన విహారయాత్రా విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి. | |
| | ***లేదా*** | |
| | మంచి నీటి సమస్యను పరిష్కరించమని కోరుతూ మున్సిపల్ శాఖాధికారికి లేఖ రాయండి. | |
| | ***జవాబు :*** | |
| | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామ | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |
| XV. | ***ఒక వ్యాసమును రాయడం :*** | 1 × 5 = 5 |
| 59. | విద్యార్థులు – సంఘసేవ | |
| | ***లేదా*** | |
| | బాలకార్మిక వ్యవస్థ – నిర్మూలన | |
| | ***జవాబు :*** | |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |